# ప్రజా సంక్షేమ పాలనలో కేసీఆర్ మించినోడు లేడు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి :**ప్రజా సంక్షేమ పాలనలో కేసీఆర్ మించినోడు మరి యొకరు లేరని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. తెలంగాణ ప్రథమ ముఖ్య మంత్రి కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. అడినవే కాకుండా అవసరమున్న అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఇప్పటికీ కేసీఆర్ పథకాలే తప్ప ప్రజల కు కొత్తగా ఒరిగింది ఏమి లేదు అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయలేక చేతులెత్తిందన్నారు. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలు,420 హామీలు ఏమైనవో తెలియదు అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద కెసిఆర్ ఇచ్చిన లక్ష తప్ప తులం బంగారం ఊసే లేదన్నారు. ఒక్కరిద్దరికే పరిమితమైన సీఎంఆర్ఎఫ్ ను అందరికీ చేరువ చేసింది కెసిఆర్ అన్నారు. రైతు భరోసా కాదు నేడు వ్యవసాయానికే భరాసా లేకుండా పోయిందన్నారు. నారుమల్లల మారిన కల్లాలను చూసి రైతులు కన్నీళ్లు పెట్టు కుంటున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులకు మోసపోయామని ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, మాజీ జెడ్పిటిసి జిడిబిక్షం, మాజీ లింగమంతు ల స్వామి దేవాలయం చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తిమే 28,నవభూమిన్యూస్:**-సమాజ సేవలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. బుధవారం కడ్తాల మండలం ముద్విన్ గ్రామంలో తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని వెంకటేష్ అభిమాని మాజీ వార్డు సభ్యులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్, మహేష్, శ్రీశైలం, కృష్ణయ్య, రాములు, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు సునిత, హంసమ్మ, కిష్టమ్మ ఆశ వర్కర్లు శ్యామలమ్మ,జ్యోతి, పద్మ మరియు మహిళా తల్లులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రావడం పట్ల హర్షం

### తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ హర్షం



**కల్వకుర్తి,,మే 28, నవభూమి న్యూస్:**-కసిరెడ్డి నారాయణరెడ్డి కి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యావంతుడు భవిష్యత్ తరాల బాటసారి తన ప్రాంత బిడ్డల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసే ప్రజానాయకుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 200వందల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను తనసొంత మండలమైన తలకొండపల్లి ప్రాంతానికి తీసుకురావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని,తలకొండపల్లి మండల అభివృద్ధికి ఇదొక మైళ్ళు రాయిగా చెప్పుకోవచ్చంటూ తలకొండపల్లి యువ నాయకుడు మండల సురేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల్ల పులి బిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అణగారిన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పిల్లల భవిష్యత్తుకై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పి ఒకకుటుంబ వాతావరణలో ఎలాంటి కులమత బేధాలు లేకుండా అందరికీ ఒకేదగ్గర విద్యను అందించడం సమా సమాజ నిర్మాణా మానవతస్ఫూర్తికి ఇదొక్క నిదర్శనం అని అన్నారు. ఈ బృహత్కరమైన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ను శంకుస్థాపన చేసిన శుభ సందర్భంగా ముఖ్యులందరికీ ఈ ప్రాంత ప్రజల పక్షానప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన తలకొండపల్లి నాయకుడు పెరుమాండ్ల సురేష్.

## కల్వకుర్తిలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల వేలం

### ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి,మే 28,నవభూమిన్యూస్ :**- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల వేలం ఉంటుందని కల్వకుర్తి సిఐ వెంకట్ రెడ్డి,ఎస్సై తెలియజేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఈనెల 30వ తారీఖున కల్వకుర్తి పట్టణం లోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డితెలిపారు పట్టుబడినబైకులు,ఆటోలు,ఫోర్వీల్ వాహనాలను వేలం వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10:30 కు ఉదయం వేలం పాట ఉంటుందని తెలియజేశారు. ఆసక్తిఉన్నవారు నిర్ణీత రుసుం డిపాజిట్ చెల్లించి వాహన వేలంలో పాల్గొనాలని ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డితెలియజేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**కల్వకుర్తి,మే 28,నవమిన్యూస్:**-కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్,దేవయ్య, మాజీ కో ఆప్షన్ రుక్ముద్దీన్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,జంపుల కృష్ణయ్య, నరసింహ, పేర కృష్ణయ్య, పరశురాములు, శ్రీకాంత్, జగదీష్,హెల్త్ డిపార్ట్మెంట్,అంగన్వాడి టీచర్,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వాఖ్యలు తగవు

◆ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూపెల్లి రాజు



**కాటారం,మే 28 నవభూమి ప్రతినిధి:**సరస్వతి పుష్కరాల్లో ధనం కన్నా కులం గొప్పది అందుకే తనపై వివక్ష చూపారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యలు తగవని కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూపెల్లి రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. కుల వివక్ష చూపుతున్నది ఎవరు చెప్పాలని,పెద్దపల్లి నుండి మూడుసార్లు ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లో బ్రాండ్ క్రియేట్ చేసిన కాకా ది ఏ కులం అని అన్నాడు. కార్మిక నాయకునిగా ఎదిగిన కాకాని ఈ సామాజిక వర్గాల వారు ఆదరించిన చరిత్ర మరువ కూడదని అన్నాడు. వెంకటస్వామి ని కాకా అని కేవలం ఆ సామాజిక వర్గం వారే పిల్చు కోలేదని అన్ని వర్గాల వారు పిలుస్తున్నట్టుగా గుర్తు చేశారు. 2009లో పెద్దపల్లి అభ్యర్థిగా గడ్డం వివేక్ పోటీ చేసినప్పుడు ఏ సామాజిక వర్గాలు వెన్నుదన్నుగా నిలిచాయో చెప్పాలన్నాడు. 2019 ఎన్నికలప్పుడు టిఆర్ఎస్ పార్టీలో వివేక్ టికెట్ ఇవ్వకుంటే నిలదీసింది ఏ సామాజిక వర్గాల్లో తెలియదా అని ప్రశ్నించాడు. 2024 లోకసభ ఎన్నికల్లో వంశీ కృష్ణ అభ్యర్థిత్వంపై సమాలోచనలు చేసి ఏడు నియోజక వర్గాల వారిని ఏక తాటి పైకి తీసుకొచ్చి ఆయనకు అండగా నిలబడింది ఎవరో తెలియదా అని గుర్తు చేశాడు. ప్రముఖ పారిశ్రామిక వేత్తలుగా కాకా కుటుంబం ఎదిగిన నేపథ్యంలో ఆ పరిశ్రమల్లో ఏ సామాజిక వర్గానికి చెందిన ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని, అందులో వారి సామాజిక వర్గం వారికి కేటాయించిన వాటా ఎంతో చెప్పాలన్నారు. మొన్నటికి మొన్న సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారు కానీ తెలంగాణలో ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారని,అక్కడ బిజెపి ప్రభుత్వానికి గతంలో ఉన్న బీజు సర్కార్ పెద్దలతో వివేక్ కుటుంబానికి ఉన్న అనుబంధం ఏంటని ప్రశ్నించారు. పెద్దపల్లి గెలిస్తే తెలంగాణలో పెద్దపల్లి లోక్ సభలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని ప్రగడ్బాలు పలికిన మాట గుర్తు లేదా అని అన్నాడు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న దళితుల ఓట్లతో గెలిసి టిఆర్ఎస్ పార్టీ వాళ్ళతో ప్రెస్ మీట్ లు పెట్టించడం కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేక కార్య క్రమాలు చేస్తూ మొదటి నుండి మీరు ఎన్ని పార్టీలు మారినా మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రతిసారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని పేర్కొన్నాడు.

# పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించండి

◆ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి: టిఎల్ రవి



**మంగపేట, మే 28(నవభూమి):** ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభం అయ్యేవరకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని భారతీయ విద్యార్థి ఫెడరేషన్(ఎస్ ఎఫ్ ఐ )మంగపేట మండల కమిటీ మంగపేట తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ ఎస్ పాదంకి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి మాట్లాడుతూ జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. కనీసం పాఠశాల ప్రారంభం అయ్యేవరకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇప్పటికే వర్షాలు ప్రారంభమై పాఠశాల ఆవరణ లో గదులలో ప్లడ్డు చేరి విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని ఆ ఆవరణలో పాఠశాలలను పరిశుభ్రం చేసి మరుగుదొడ్లు నిర్మించి , కరెంటు, త్రాగు నీరు, ఉచిత టెక్స్ట్ ,బుక్స్ నోట్, యూనిఫార్మ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను పరిశుభ్రంగా ఉంచాలి. అలాగే పాఠశాలలో పరిశుభ్రం లేకపోవడం, టీచర్ పోస్టులు ఖాళీగా ఉండటం వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేరే పరిస్థితి చేయి దాటిపోయిందని ఇలాగే జరిగితే ముందు ముందు ప్రభుత్వ పాఠశాలలో కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదని వెంటనే బాత్రూంలు ,మరుగుదొడ్లు అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని వారన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఇసుక ర్యాంపు లు ఎక్కువ ఉండటం వలన లారీలు విపరీతంగా రావడం వల్ల ఆక్సిడెంట్లు బాగా అవుతున్నాయి జూన్ 12న నుంచి ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం మూడు గంటల నుంచి 5 గంటల వరకు లారీలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులంతా ఏకమై భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మంగపేట మండలంలో ఉన్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులనువారి వారి మాతృ పాఠశాలలోనే ఉంచాలని కానీ ఎటువంటి డిప్యూటేషన్లో ఇతర పాఠశాలకు అధికారులు పంపించకూడదు అని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లంజపల్లి సిద్దు, కాట ముకుందం, తోకల మురళి తదితరులు పాల్గొన్నారు.

### అయ్యా ... సార్లు, ఆఫీసర్లు,

# నేను మెయిన్ రోడ్డును మాట్లాడుతున్నాను




**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**-అయ్యా నా విన్నపము ఆలకించి ఆచరిస్తారని మనవి నా బాధ మీకు కాకుంటే మరి ఎవరికి చెప్పగలను సార్లు, ఎందుకంటే నా బాధ పట్టించుకునే అధికారులు మీరే కాబట్టి నేను మీకు మాత్రమే చెప్పగలను. కాబట్టి నా మొర ఆలకించి నామీద శ్రద్ధ వహిస్తారని నా బాధ మీకు చెప్పుకుంటున్నాను. మరి నా నా బాగోగులు త్వరలో చూస్తారు కదూ ...! అయ్యా విషయం ఏమిటంటే ఈ మధ్యకాలంలో సూర్యాపేట బైపాస్ మీద నుంచి జనగాం వెళ్లాల్సిన వాహనాలన్నీ వెళ్లాల్సిన మార్గంలో వెళ్లకుండా అక్కడ రోడ్డు వాహనాలన్నీ మరమ్మతులు జరుగుతున్న కారణంగా ప్రతి భారీ వాహనాలు హైటెక్ బస్టాండ్ దాటిన తర్వాత నా అంజనాపూరి కాలనీ మెయిన్ అయినా నా మార్గం నుండి జనగాం వెళ్ళడానికి నా మార్గాన్నీ ఎంచుకుంటున్నారు. పైగా జనగాం నుండి సూర్యాపేటకు వచ్చే భారీ వాహనాలు కూడా నామీద నుంచే అలాగే చుట్టుపక్కల చిన్నచితిగా గ్రామాల నుంచి వచ్చే ప్రతి వాహనం కూడా నన్నే ఎంచుకొని నా మార్గం మీదుగా ప్రయాణిస్తున్నారు. మొన్నటివరకు నరకప్రాయంగా ఉన్న నా కాలనీ సందు గొందులు ఈ మధ్యకాలంలో కాస్త సీసీ రోడ్లు పోసుకొని సుందరంగా ముస్తాబు అయినవి , కాలనీవాసులు కాస్త సంతోషంగా కొన్ని రోజుల నుండి సంతోషంగా తిరుగుతున్నారో లేదో ఇంతలో నా మీదికి అధిక బరువైనటువంటి భారీ వాహనాలు కూడా నా మీద నుండి తిరగడం మొదలుపెట్టాయి. ఎన్ని వాహనాలు నా మీది నుండి తిరగడంతో నా పరిస్థితి నరకప్రాయంగా తయారైంది నా శరీరం మొత్తం పెద్దపెద్ద తూట్లమయంగా మారుతుంది. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో భారీగా కురుస్తున్న వర్షాలు కారణంగా నా శరీరానికి మరి కొన్ని రంధ్రాలు పడుతున్నాయి . గుంటలమయంగా మారినటువంటి నా శరీరంలో వర్షపు నీటి ప్రవాహం వల్ల నీళ్లన్నీ చేరి ఆగిపోయి నా మీద ఉన్నటువంటి లోతైన గుంటలు నామీద రాకపోకలు జరుగుతున్న వాహనదారులకు, మరియు నా కాలనీ వాసులకు నా పరిస్థితి తెలియకపోవడంతో నీళ్లు నిండి ఉన్న గుంటల వల్ల వాళ్లకు తెలియకుండా కామన్ గా వచ్చేస్తున్నారు దానివల్ల చాలామంది పడిపోతున్నారు ఇబ్బందులు గురవుతున్నారు ఈ రోడ్డు పాడుగాను అంటూ నన్ను తిట్టుకుం టున్నారు . నాకు చాలా బాధవు తుంది నా ద్వారా ప్రయాణిస్తున్నటు వంటి వాహన దారులకు ఎలాంటి హాని చేయకూడదనేది నా హృదయ ఆవేదన నన్ను ఎవరు తిట్టుకోకుండా నామీద నుంచి హ్యాపీగా జర్నీ చేయాలనేది నా కోరిక మరి నాలోని లోటుపాటులను సర్ది చేయాల్సినటు వంటి బాధ్యత మీదే కాబట్టి అధికారుల అయినటువంటి మిమ్మల్ని వేడుకుంటున్నాను. అంతేకాకుండా కొన్ని ఇసుక ట్రాక్టర్లు స్కూల్ బస్సులు కొందరు ఆగతాయి కుర్రాళ్ళు, ఆటోలు వాళ్లు వాహనాలని జోరుగా నడుపుతూ ఒక్క బ్రేకు కూడా వేయకుండా నెమ్మదిగా వెళ్లకుండా రయ్య రయ్యమని వెళ్తున్నారు. అందుకు చిన్న చిన్న పిల్లలు, ఆడవాళు ,,వృద్ధులు రోడ్డు దాటడానికి భయపడుతూ ఉన్నారు, కనీసం నామీద అక్కడక్కడ నాలుగు స్పీడ్ బ్రేకర్లు అన్న వేయాలని నా మనవి అలాగే గుంటల మయమైనటువంటి నా శరీరాన్ని బాగు చేసి నా హృదయ వేదన తగ్గిస్తారని అధికారులకు రెండు చేతుల తో నమస్కరించి వేడుకుంటున్నాను మరి ఆలస్యం చేయకుండా నా బాగోగులు చూస్తారు కదూ...ఇంక సెలవు అండి. ఇట్లు అంజనాపురి కాలనీ వాసుల క్షేమం కోరుతూ నేను అంజనాపురి కాలనీ మెయిన్ రోడ్డును.

## ఈజిఎస్ నిధుల అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



**గార్ల, నవభూమి,మే 28:** బినామీ పేర్లతో కూలీ వేతనాలను స్వాహా చేస్తున్న ఈజీఎస్ అక్రమార్కులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గార్ల మండలం మద్ది వంచ గ్రామానికి చెందిన ఈజీఎస్ కూలీలు బుధవారం గార్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి పలువురు కూలీల సంఘం నాయకులు మాట్లాడుతూ మద్ది వంచ గ్రామపంచాయతీ కి చెందిన టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు గత ఏడాది కాలంగా బినామీ పేర్లతో పాటు మరికొందరి కూలీ పేర్లను హాజరు వేసి ఈజీఎస్ నిధులను కైంకర్యం చేస్తున్నారన్నారు. ఇదేమని టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను నిలేస్తే ఏలాంటి సమాధానం చెప్పడం లేదని, ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఈజీఎస్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఓ మంగమ్మ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. మల్లేష్, ఎండి రిజ్వానా బేగం, భాగ్యమ్మ, కేతమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో దూమపానాన్ని పూర్తిగా నిషేదించాలి

### జిల్లా న్యాయవాది, రాగళ్ల.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిది మే 28 :**జిల్లాలోని హెూటళ్ళతో పాటు పలు బహిరంగ ప్రాంతాలలో దూమపానాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా న్యాయవాది రాగళ్ల. శ్రీహరి అధికారులను కోరుతున్నారు ప్రజల ఆరోగ్య రక్షణదృష్ట్యా పాసివ్ స్మోకింగ్ చేసే వారికి కాకుండా పక్కన కూర్చొని పీల్చే పొగ గాలి వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. కనుక స్మోకింగ్ చేసే వారు దీనిని దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని గుర్తు చేశారు. కార్పొరేట్ కంపెనీలలో ప్రత్యేకంగా స్మోకింగ్ జోన్లను ఏర్పాటుతో ఎవరికీ అంతరాయం లేకుండా చూస్తారని. అదే తరహాలోనే జిల్లాలోని హెూటల్ యజమానులకు పలు ప్రాంతాలలో ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీసు అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా దూమపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ ప్రజల. ఆరోగ్యాన్నికాపాడే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోగలరని జిల్లా న్యాయవాది రాగళ్ల. శ్రీహరి అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## బైక్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కాటారం,మే 28 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా మండల కేంద్రం లోని బైక్ మెకానిక్ లు అందరూ ఒక చోట సమావేశమై సంఘం యొక్క నియమ నిబంధనలు చర్చించు కుని,ధరల పట్టిక రూపొందించుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ కాటారం అధ్యక్షునిగా మారిశెట్టి శ్రీనివాస్,గౌరవ అధ్యక్షునిగా జ్యోతి రాజు, ఉపాధ్యక్షులుగా సిద్ధం గణేష్,కార్యదర్శిగా దికొండ నరేందర్,కోశాధికారిగా పున్నం చందు,ప్రచార కార్యదర్శిగా కుసుమ శ్రీనివాస్,సలహాదారులుగా రాజేందర్,ముఖ్య సలహాదారునిగా తోట శంకర్, కార్యవర్గ సభ్యులుగా తబ్బుడ దేవేందర్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ నియమ నిబంధనలకు ప్రతి ఒక్క సభ్యుడు కట్టుబడి ఉండాలని,లేని యెడల అసోసియేషన్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపాడు.

## పశువుల అక్రమ రవాణా పట్టుకున్న పోలీసులు





**కాటారం,మే 28 నవభూమి ప్రతినిధి:**ఛత్తీస్ గడ్ రాష్ట్రం నుండి హైదరాబాద్ కు అక్రమంగా రవాణా చేస్తున్న 30 పశువులను మంగళవారం రోజున రాత్రి కాటారం పోలీసులు పట్టుకుని గోశాలకు తరలించారు. కాటారం సబ్ డివిజన్ నుండే కాకుండా ఛత్తీస్గడ్,మహారాష్ట్ర నుండి జాతీయ రహదారి గుండా పెద్ద ఎత్తున పశువుల రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే మంగళవారం రోజున రాత్రి కాటారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా చత్తీస్ ఘడ్ నుండి హైదరాబాద్ కు పశువులను వ్యాన్ లో అక్రమంగా రవాణా చేస్తుండగా కాటారం పత్తి మిల్ సమీపంలో కాటారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానంతో వ్యాన్ తనిఖీ చేయగా వ్యాన్ లో 30 పశువులు ఉన్నాయి. అందులో 7 ఎద్దులు,23 ఆవులు,గేదెలు ఉన్నట్లు తెలిపారు. పట్టుకున్న పశువులను భూపాలపల్లి మండలం లోని రాంపూర్ గోశాల కు తరలించినట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. కాటారం వెటర్నరీ డాక్టర్ ధీరజ్, అటెండెంట్ అక్రం,హెడ్ కానిస్టేబుల్ రమణయ్య లు పాల్గొన్నారు. కాటారం ప్రొబేషనరీ ఎస్ఐ గీత రాథోడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అవెన్యూ ప్లాంటేషన్‌పై జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

### సిపిఎం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ అమిత్‌కు వినతి





**మిర్యాలగూడ నవభూమి, మే 28:**- మిర్యాలగూడ మున్సిపాలిటీలో అవెన్యూ ప్లాంటేషన్ పై జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఇంచార్జి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సబ్ కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం టూటూన్ కార్యదర్శి బావాండ్ల పాండు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో హరితహారం బడ్జెట్ కింద పట్టణంలోని బైపాస్ రోడ్డులో నందిపాడు బైపాస్ నుండి ఖలీల్ దాబా వరకు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని సుమారు 70 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. అట్టి నిధులతో 90 రోజుల్లో మొక్కలు నాటాల్సి ఉన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని గుర్తు చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు రావడం మున్సిపల్ అధికారులు బదిలీ కావడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు మొక్కలు నాటకుండానే అవెన్యూ ప్లాంటేషన్ కింద మంజూరైన 70 లక్షల రూపాయలను చెక్కు రూపంలో డ్రా చేశారని విమర్శించారు. ఈ విషయం పత్రికల్లో ప్రచారం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలుగా అనేక అవినీతి జరిగిందని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని ఆయా విభాగాలలో జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టి వాటిని ఆరికట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, అయూబ్, గోవర్ధనా ఎల్.మాధవరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, కృష్ణయ్య, చారి, పాపారావు, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
గురువారం
29,మే, 2025

# సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



గార్ల, నవభూమి, మే 28: సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్రంలో అధికారంలో మహబూబాబాద్ నవభూమి (ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ ఘోరం విఫలమైందని, పథకాలను ప్రకటించడం తప్ప ప్రజల దరి చేర్చడం లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి. సక్రు విమర్శించారు. గార్ల న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన రైతు కూలీ సంఘం మండల కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు బంధు, రైతులకు బోనస్ ను నేటి వరకు పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో జమ చెయ్యలేదని, వ్యవసాయ సీజనల్ ప్రారంభమవుతున్న నేటికీ పాత రుణాలు మాఫీ కాకపోగా కొత్త రుణాల ఊసే లేదన్నారు. కల్తీ, ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలను అరికట్టాలని, గడువు ముగిసిన విత్తనాలను విక్రయాలు జరిపే డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల కేటాయింపులో అధికార పార్టీ నాయకుల జోక్యం నివారించాలని సక్రు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ జూన్ 6న వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన సదస్సు జయప్రదం చేయాలని సక్రు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మనోహర్, వీరభద్రం, భద్రయ్య, గణేష్, రాందాస్, భద్రాజి, బాబు రావు, మాన్య, తదితరులు పాల్గొన్నారు.


## కరాటేతో ఆత్మ రక్షణ.. ధైర్య సాహసాలు అలవడుతాయి...



కోదాడ మే28(నవభూమి ప్రతినిధి):కరాటేతో ఆత్మ రక్షణతో పాటు ధైర్య సాహసాలు , క్రమశిక్షణ అలవాడతాయని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం అన్నారు. బుధవారం పట్టణంలోని పెరిక హాస్టల్ భవన్ ఆవరణలో స్టూడెంట్ కోఫో ఖాన్ కరాటే క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేందుకు కరాటే దోహదపడుతుందన్నారు. కరాటే తో శారీరక దృఢత్వం మానసిక బలం పెరుగుతాయన్నారు. కోదాడ విద్యార్థులు కరాటే లో రాణించి పేరు తేవాలన్నారు. విద్యార్థులు కరాటే లో రాణించేందుకు కోఫో ఖాన్ కరాటే క్లబ్ నిర్వాహకులు మాధవి లత చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సమ్మర్ క్యాంపు పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కోచ్ మాధవి లత, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ అమిత్

**అధికారులు, సిబ్బందిపై చర్యలు షురూ టిపిఓ సరెండర్, ఆరుగురికి స్థాన చలనం**



మిర్యాలగూడ నవభూమి, మే 28:- మిర్యాలగూడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు, వెంటనే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ అమిత్ కు మొక్క అందించి శాలువాతో కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య సత్కరించారు. మున్సిపల్ కార్యాలయ పనితీరు, పరిస్థితి తెలుసుకున్న ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో విధులకు సక్రమంగా రాని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు సరెండర్ చేసినట్టు తెలిపారు. పూర్తి స్థాయిలో పని చేసే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను నియమించాలని డైరెక్టర్ ను కోరినట్టు తెలిపారు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, నరేందర్, వెంకట్ లను ఎందుకు సస్పెండ్ చేయకూడదని షో కాస్ నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా కార్యాలయంలో పని చేసే ముగ్గురికి సెక్షన్ లు మార్చినట్టు, మెమో ఇచ్చినట్టు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించనీ వారిపై కఠినాతి కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఎలా పని చేస్తున్నారు, చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేయాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యే అహర్నిశలు కృషి

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



పాలకుర్తి నవభూమి మే 27 :ఇంటిగ్రేటెడ్ స్కూల్ల మంజూరికి ఫలితంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞ తలు. హైదరాబాద్: పాలకుర్తి నియోజక వర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది, నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అహర్నిశలు కృషి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి,పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారని, ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది అని అన్నారు.ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలతరుపున ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అన్నారు.ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం.ఈప్రాజెక్టు నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది అని ఎమ్మెల్యే అన్నారు.

## జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి





సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ . బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పి నాగేశ్వరరావు ని ఘనంగా సన్మానించిన ఎస్పీ.సూర్యాపేట జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పి గా పనిచేస్తున్న నాగేశ్వరరావు బదిలీ ఆయన విషయం తెలిసినదే. ఆయన స్థానంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి అదనపు ఎస్పి అడ్మిన్ గా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఎస్పి ని కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు.బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పి నాగేశ్వరావు ని ఘనంగా సన్మానించినారు. దీర్ఘకాలం జిల్లా పోలీస్ శాఖలో సేవలు అందించినందుకు ఎస్పీ నాగేశ్వరరావు ని అభినందించారు..

# పిల్లల అక్రమ రవాణా ముఠా అరెస్టు




సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:- 13 మంది సభ్యులను అదుపులోకి తీసుకున్న సూర్యాపేట పోలీసులు.ఈ ముఠా సభ్యులు 28 మంది పిల్లలను అక్రమ రవాణా చేసినట్టు గుర్తింపు.10 పిల్లలను గుర్తించి సురక్షితంగా అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఏడుగురు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు.దీని వెనుక ఉన్న నిందితుల కోసం మరియు వాస్తవ తల్లిదండ్రుల కోసం దర్యాప్తు కొనసాగుతుంది.సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు జువెనల్ జస్టిస్ ఆక్ట్ 2015 ప్రకారం కేసు నమోదు.సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నందు కేసు వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు.తేది: 28-05-2025 న 13 మంది సభ్యులు కలిగిన పిల్లల అక్రమ రవాణా ముఠాను అరెస్టు, సూర్యాపేట %డ% నల్గొండ జిల్లాలకు చెందిన వివిధ గ్రామాల నుండి (07) మంది మగ శిశువులు, (03) మంది ఆడ శిశువులను వారు టేకుమట్ల (02) బాలుడు శిశువులు, సూర్యాపేట పట్టణం (02) బాలికల శిశువులు, పెన్పహాడ్ (01) బాలుర శిశువులు, సూర్యాపేట జిల్లా ఉప్పలపహాడ్ (02) బాలుర శిశువులు, నల్గొండ జిల్లాకు చెందిన చిన్న సూరారం (01) బాలిక శిశువు మరియు హైదరాబాద్ (01) బాలుర శిశువులను రక్షించారు. పిల్లలందరినీ నల్గొండలోని బాలల సంక్షేమ కేంద్రానికి అప్పగించారు.కేసు వివరాలు:సూర్యాపేట పట్టణంలోని యాదగిరి మరియు ఉమా రాణి అనే ఒక వ్యక్తి గుడ్ల పంపిణీ వృత్తిని చేస్తూ పిల్లలు లేని తల్లిదండ్రుల గురించి తెలుసు కొని. ఆడ/మగ శిశువు లను బట్టి వారి కమీషన్ 10 వేల నుండి 2 లక్షల వరకు కలిపి మొత్తం 5 నుండి 10 లక్షల వరకు బేరం కుదుర్చుకొని అక్రమంగా దత్తత తీసుకున్న పిల్లలను వారికి అందించేవారు. పైన పేర్కొన్న గ్రామాలను సందర్శించి, %ూా%-3 నుండి %ూా%-12 ల ద్వారా మధ్యవర్తిత్వం ద్వారా శిశువులను క్రింద పేర్కొన్న తల్లిదండ్రులకు పిల్లలను అక్రమంగా దత్తత ఇచ్చేవారు. %ూా%-13 కారు డ్రైవరు అతనికి కూడా పైవిషయాలు అన్నీ తెలుసు.నిందితుల అరెస్టు:తేది: 28-05-2025 న ఉదయం 10 గంటలకు అక్రమ దత్తతలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా దత్తత తీసుకున్న అంజయ్య %డ% నాగయ్యలను అరెస్టు చేసి వారి ఒప్పుకోలు ఆధారంగా నిందితులు %ూా-1 డూా%-2 లను అరెస్టు చేయడం జరిగినది. అది విధంగా అక్రమ దత్తత గురించి చర్చించడానికి శిశువుల ఆక్రమ రవాణా ముఠా బృందం సూర్యాపేటకు వచ్చారని, వారు ఇప్పుడు సూర్యాపేటలోని హైటెక్ బస్ స్టాండ్లో అందుబాటులో ఉన్నారని తెలుపగా వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితులు %ూా%-3 నుండి %ూా%-13 వరకు అరెస్టు చేయడం జరిగినది మరియు వారి తల్లిదండ్రులను కూడా అరెస్టు చేయడం జరుగుతుంది. తదుపరి నెరసులను గౌరవనీయులైన %జీఖీజవీ% కోర్టు, సూర్యాపేట ముందు హాజరు పరుచడం జరుగుతుంది.సూర్యాపేట డిఎస్పీ నేతృత్వంలో పై నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనపర్చిన %జజూ% సూర్యాపేట పోలీస ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. శివ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. రాజశేఖర్, సూర్యాపేట రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ %జజూ ా×% పి. హరి కృష్ణ, సూర్యాపేట రూరల్ %ా×% బాలు నాయక్, పెన్ పహాడ్ ఏలీస్ ఎస్ఐఐ కె. గోపి కృష్ణ, చివ్వెంల పోలీస్ ఎస్ఐ వి. మహేష్ మరియు %జజూ% సిబ్బంది లను జిల్లా పోలీస్ అధికారిశ్చకె. నరసింహ గారు అవినందిచారు.

# మిర్యాలగూడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

◆ నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, జడ్పి మాజీ చైర్మన్ రవికుమార్, టీడీపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు





మిర్యాలగూడ-నవభూమి మే 28:- తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం ఎన్టీ రామారావు 102 జయంతి వేడుకలు బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాజీ జడ్పి చైర్మన్ సిడి.రవికుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్ రావు, కె.రామలింగయ్య యాదవ్, బిఆర్ఎస్ నేత తిరందాసువిష్ణు, కమ్మ సంఘం ఆధ్వర్యంలో పూనాటి లక్ష్మీనారాయణ, రాము, గంగాధర్, కృష్ణ, దుర్గ, వెంకట్ రత్నంలు ఆర్టీసీ బస్టాండ్ ముందున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా మిర్యాలగూడ టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, బస్టాండ్ ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా మాజీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, వేములపల్లి సింగల్ విండో చైర్మన్ జడ రాములు యాదవ్ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలొ మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, చవల వెంకటేశ్వర్లు టిఎన్టియుసి నాయకులు వి.గోపాలకృష్ణ, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు ఏచూరి అనంతరాములు, రాష్ట్ర ఎస్సి విభాగం నాయకులు నూక పంగు కాశయ్య, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మచ్చా సైదులు పార్లమెంట్ సాంకేతిక విభాగం నాయకులు రావిరాల నాగేందర్, అనుముల సైదులు, పోనుగోటి వెంకిటేశ్వర్రావు, సీనియర్ నాయకులు కస్తూరి సత్యనారాయణ, మేరెడ్డి మాధవరెడ్డి, రూపావత్ రమేష్ నాయక్, దాసోజు కాంతచారి, తెలుగుయువత నాయకులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షుడు ఇండ్ల గణేష్ పాల్గొన్నారు.

# చేనేత వస్త్ర కళా ఎంతో కళాత్మకంగా ఉంది

◆ ఆఫ్రికా ఖండం విదేశీ మీడియా కంటెంట్ ప్రతినిధుల బృందం ◆ కళ పునర్వి యూనిట్లో చిటికెలను పరిశీలిస్తున్న విదేశీ ప్రతినిధులు



భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 28 :వారసత్వ చేనేత ఇక్కత్ కళ నైపుణ్యం ఎంతో అద్భుతపరిచి రీతిలో కళాత్మకంగా ఉందని ఆఫ్రికా దేశపు విదేశీ మీడియా కంటెంట్ బృంద సభ్యులు అన్నారు.పురపాలక కేంద్రంలో బుధవారం ఆఫ్రికా పశ్చిమ ఆఫ్రికా ఖండంలోని 15 దేశాలకు నుండి 30 మంది విదేశీ మీడియా కంటెంట్ సభ్యులు తెలంగాణలో ఐదు రోజుల పర్యటనలు భాగంగా బుధవారం పోచంపల్లిని వారు సందర్శించారు .ఈ సందర్భంగా టూరిజం పార్క్ లో ఏర్పాటు చేసిన చేనేత మ్యూజియాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కలకు సంబంధించిన విషయాలను గైడ్ వారికి వివరించారు . ఈ సందర్భంగా వారు ఉత్సాహంగా చేనేత రాట్నాన్ని ఉత్సాహంగా తిప్పుతూ ఫోటోలకు ఫోజులిచ్చారు. అనంతరం మ్యూజియంలోని మొగ్గాన్ని వారు సందర్శించి నేస్తున్న తీరును వారు పరిశీలించారు. అనంతరం స్థానిక కళాపున రవి హ్యాండ్లూమ్ యూనిట్ని వార సందర్శించి చేనేత చిటికీ సంబంధించిన పనిని వారు ఆసక్తిగా తిలకించడంతోపాటు పనిలో తాము కూడా పాల్గొంటున్న ఈ విధంగా వారు కార్మికులతో ముచ్చటిస్తూ గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల పర్యటనలు తెలంగాణ టూరిజం ఎంతో గొప్పగా గడిపామని తెలిపారు.ఇక్కడ చూడదగ్గ ప్రాంతాలు వాతావరణం, సాంస్కృతి సాంప్రదాయాలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయని వారు అన్నారు, ఈరోజు సందర్శించిన పోచంపల్లి చేనేత వస్త్ర కళా ఎంతో గొప్పదని వారు తెలిపారు. కార్మికుల రూపొందిస్తున్న చేనేత రంగురంగు వస్త్రాలు ఎంతో కాలాత్మకంగా ఉన్నాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ రూరల్ %ఎఆ% రాములు, నాయబ్ తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆడపిల్ల ఇంటికి వెలుగు, ఆడపిల్ల పుడితే పండుగ చేసుకోవాలి!



తిరుమలాయపాలెం నవ భూమి మే 28 :అమ్మాయి పుడితే ఇంటిల్లిపాదీ పండుగ చేసుకోవాలని, అదృష్టం ఉన్నవాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆడపిల్ల జన్మోత్సవ వేడుకలను కన్నుల పండుగగా, ఘనంగా నిర్వహించారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన షేక్ నసీమా మైబు పాషా కు ఇటీవల ఆడపిల్లకు జన్మనివ్వగా.. మండల స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య, ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్ ఆమె ఇంటికి వెళ్లి మిఠాయి బాక్స్, పండ్లు, ధ్రువపత్రం, చిన్నారికి నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో తల్లితోపాటు భర్త మైబ్ పాషా నీ వారి అత్త,మామలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య మాట్లాడుతూ...ఆడపిల్లలు జన్మిస్తే తల్లిదండ్రులు భారంగా కాకుండా, వరంలా భావించాలని అన్నారు. ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్,ఏవో నా రెడ్డి సీతారామరెడ్డి, ఎ సీడీపీఓ ఉదయశ్రీ, సూపర్వైజర్ ఎం సావిత్రి, టి సావిత్రి టి లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ పప్పుల కవిత సాలే విజయ రాణి పూజల కేతమ్మ సాలె రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మంజూరు చేయించిన ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డికి సన్మానం

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**





పాలకుర్తి నవభూమి మే 28 :హైదరాబాద్: పాలకుర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడాన్ని పురస్కరించుకుని,బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని,వేరు వేరుగా కలసి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ..ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుతో విద్యా రంగానికి కొత్త ఊపోస్తుంది.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వలస కూలీ, వ్యవసాయ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది అని అన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు స్థానిక విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్న విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమ నరసయ్య, హమ్య నాయక్,మండల ముఖ్య నాయకులు కీసర సునీల్ రెడ్డిపాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,కొడకండ్ల మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కలీం ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోరారిశెట్టి అంజయ్య, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న,సీనియర్ నాయకులు,పనస శ్రీనివాస్,చెన్నూరు మాజీ ఎంపీటీసీ కారుపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## 10 చిన్నారులను విక్రయించిన ముఠా





సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి :ఇతర రాష్ట్రాల నుంచి చిన్న పిల్లలను తీసుకొచ్చి సూర్యాపేట జిల్లాలో విక్రయిస్తున్న ముఠా... సంతానం లేని దంపతులే టార్గెట్ గా దందా...ఒక్కో శిశువుకు రూ 3 లక్షల నుంచి 7 లక్షల వరకూ విక్రయం ఇప్పటిదాకా జిల్లాలో 28 మంది చిన్నారులను అమ్మినట్టు పోలీసుల నిర్ధారణ...10 మంది చిన్నారులను స్వాధీనం చేసుకున్న పోలీసులు...సూర్యాపేట టౌన్ పోలీసుల అదుపులో 18 మంది ముఠా సభ్యులు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి



సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:సూర్యాపేట: మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ సూర్యాపేట అభిమాన సంఘం నాయకులు నేరేళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న పాత్రలో నటుడిగా తెలుగుజాతి వారికి సుపరిచితుడని అన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన హయాంలో అనేక సంస్కరణలు, రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఫలాలు అందేలా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, గోపగాని గిరిగౌడ్, కొండగడుపుల సూరయ్య, తప్పెట్ల శ్రీరాములు, గునగంటి మధు, కారింగుల వేణు, కొండా రాజీవ్, పోలగాని ఉపేందర్, ఎలుగూరి వెంకటేశ్వర్లు, గునగంటి వెంకటేశ్వర్లు, గునగంటి కృష్ణ,తోట శ్రీను, పొదిళ్ల హరిరామ ప్రసాద్,నేరేళ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ రిజిస్టర్ తనిఖీ చేసిన సింగరేణి చీఫ్ లైజన్ ఆఫీసర్



**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:**సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్ లో ఈ బుధవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్ వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను అంతర్గత మరియు ఎక్స్టర్నల్ పద్ధతిలో భర్తీ కొరకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను ఈరోజు తనిఖీ చేశారు. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్ మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ సభ్యుల బృందం రోస్టర్ తనిఖీపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్, ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతులా, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ కె . హతి రామ్, కార్పొరేట్ ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, కార్పొరేట్ సెక్రటరి బి. రాంసింగ్, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఎం (పర్సనల్) పి. వేణు గోపాలరావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డివైపిఎం డి.నాగేశ్వర రావు, పిఓఏ సిహెచ్ వెంకట రమణ మరియు రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ప్రజా సేవకుడు మంద జనార్ధన్





**మహాముత్తారం మే28 నవభూమి:** మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు ఆర్ఎంపి మంద జనార్ధన్ పోలారం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన దీకొండ మల్లయ్య అంత్యక్రియ యాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా ఉట్లపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం మరణించిన కాపుల భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల రైస్ బ్యాగ్ డొనేట్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న మంద జనార్ధన్ ను పలు గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**-శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతిలో 450 మార్కులు పైగా ఉత్తీర్ణత సాధించిన యాదవ సంఘం విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఐ ఫంక్షన్ హాల్ లో నగదు బహుమతితో పాటు షీల్డులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు ఒట్టే జానయ్య యాదవ్, శ్రీకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఊర రామమూర్తి, యాదవ సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ వజ్జ వీరయ్య యాదవ్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలే బోయిన నర్సయ్య యాదవ్, ఊర గాయత్రి, తదితరులు పాల్గొన్నారు..

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం



**మహాముత్తారం మే28 నవభూమి:** దళిత వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల పోరాటయోధుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణమని మండల బీఆర్ఎస్ యువజన నాయకులు పంగ సంపత్ అన్నారు. మూడు దశాబ్దాలు అనిర్విరామ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకోవడం పట్ల దళిత జాతులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని సంపత్ తెలిపారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు



**మణుగూరు మే 28 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషమని పార్లమెంటరీ కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతిరావు అన్నారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకునిగా, పేదల పాలిట పెన్నిధిగా, రైతన్నలకు అండగా, కార్మిక సోదరులకు దన్నుగా, అభిమానులకు ఆరాధ్య దైవంగా, నిలిచిపోతుంది మీ ఘన చరిత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లీడి లోకేష్, సీనియర్ నాయకులు ముసునూరి చంద్రరావు, సీనియర్ నాయకులు మల్లీడి లాలయ్య, తాత రామారావు, పాలవాది సుధాకర్, మద్దెల భద్రయ్య, ఉప్పలపాటి రాంబాబు, మల్లికార్జున్, దారపనేని హరి, మానుకొండ ఉమాకర్, నందమూరి తారక రామారావు, అభిమాని వేముల లక్ష్మయ్య, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జి రాము, వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యాన్ని అందించాలి



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**-ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దండ్గే అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భార్గవి హాస్పటల్ ను ప్రారంభించి మాట్లాడారు మనుషులకు ఆ బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమే అని అలాంటి వైద్య రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంచుకొని పదిమంది ప్రాణాలు కాపాడేందుకు ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టరు 24 గంటలు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని సూర్యాపేట పట్టణ సుదూర ప్రాంతాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం అతిథులను శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,డాక్టర్ సుధీర్ జనరల్ ఫిజీషియన్, మేనేజ్మెంట్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు బంగారం షాపులో
# చోరీ చేసిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్







**మణుగూరు మే 28 నవభూమి ప్రతినిధి:** ఈనెల 23న మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో మణుగూరు మెయిన్ రోడ్ లో గల శ్రీవారి జువెలర్స్ షాపులో ఒక్కరు మాత్రమే ఉండడం గమనించి ఒక వ్యక్తి మాస్క్ వేసుకొని షాపు లోపలికి వెళ్లి, షాప్ లో పనిచేస్తున్న ఆమెతో మాటల్లో పెట్టి షాపులో నుండి బంగారు ఆభరణాలు సుమారు132 గ్రాముల గల బాక్స్ ను దొంగిలించడం జరిగింది. షాపు యజమాని దేవతా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రామారావులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సీసీటీవీ ఫుటేజీ, లాడ్జిలు వెతకడం ప్రారంభించామని,ఈ క్రమంలో నిన్న 27న ఎస్సై మేడ ప్రసాద్ తన సిబ్బంది రామారావు, కొర్ర బాలు లతో హనుమాన్ టెంపుల్ దగ్గర్లో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి, పట్టుకొని విచారించగా తన పేరు గొర్రెల సత్యనారాయణ, ఊరు ఆకివీడు, భీమవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వాడని చెప్పి తాను మణుగూరు శ్రీవారి జువెలరీ షాప్ లో చేసిన దొంగతనం ఒప్పుకొని అందులో నుండి తీసిన బంగారం చైన్లు -6, నల్లపూసల గొలుసు-1, బేబీ రింగ్స్ 5, సుమారు 132 గ్రాముల బరువుగలవి తీసి చూపించినాడు. అంతేగాక తాను అంతకుముందు వరంగల్ సాయి గణేష్ జువెలరీ షాపులో దొంగతనం చేసిన చిన్న చిన్న బంగారం చెవి కమ్మలు 20 జతలు సుమారు 30 గ్రాములు కూడా చూపించినాడు. గొర్రెల సత్యనారాయణ సుమారు 35 పైగా రెండు రాష్ట్రాలలో బంగారు షాపులలో దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగింది.మణుగూరు, వరంగల్ తో పాటు తిరుపతి, కర్నూల్లో కూడా దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడంతో ఈరోజు నిందితున్ని మణుగూరు కోర్టులో హాజరపరిచామని, కేసు ఛేదించిన బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై ప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రామారావు మరియు మణుగూరు సిబ్బంది రామారావు, బాలు సిసిఎస్ సిబ్బంది వెంకట్ నారాయణ, విజయ్ లను మణుగూరు డిఎస్పి అభినందించారు. ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున ఎవరైనా ఊరు వెళ్తున్నప్పుడు పోలీస్ లకు తెలియజేయాలని, అదేవిధంగా ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు లేకుండా చూసుకోవాలని, ప్రజలందరూ వారి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# కొండరెడ్ల అభివృద్ధికి కృషి చేస్తా

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**అశ్వారావుపేట టౌన్ మే 28 నవభూమి:** బుధవారం నాడు అశ్వరావుపేట మండలం తిరుమల కుంట గ్రామములో కొండ రెడ్ల గిరిజనులను కలిసి వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా పీఎం జన్మన్ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని, సొంత స్థలము ఉన్న కొండరెడ్ల కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని, ఈనెల 31 వరకు సర్వే ఉంటుందని,వారంరోజుల్లో ప్రతి ఒక్క కొండ రేడ్ల కుటుంబాలకు శాంక్షన్ పత్రాలు ఇచ్చి మూడు నెలల్లో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామని అన్నారు. నిరుద్యోగులైన కొండ రెడ్ల గిరిజన యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందేలా చూస్తామని, పోడు పట్టాలు ఉన్న కొండరెడ్ల గిరిజన రైతులకు ఇందిరా గిరి జలవికాసం పథకం ద్వారా బోరు మోటారు డ్రిప్ ఇరిగేషన్ కనెక్షన్లు ఇప్పించి ఆయిల్ ఫామ్స్, వెదురు, మునగ చెట్లు పెంపకం చేపడతామని, అంతర్ పంటలుగా పండ్లు కూరగాయలు మరియు ఇతర ఆకుకూరలకు సంబంధించిన పంటలు వేసుకోవచ్చని అన్నారు. కొండరెడ్ల విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా గురుకులంలో ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు లేదా ల్యాప్టాప్ అందిస్తామని అన్నారు. మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న ధనలక్ష్మికి సోమవారం నాడు ల్యాప్టాప్ ఐటీడీఏ ద్వారా అందిస్తామని, నిరుద్యోగులైన కొండరెడ్ల యువతీ యువకులకు వారే సొంతంగా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మహిళలకు కుట్టు శిక్షణలు, యువకులకు సెల్ఫోన్ రిపేర్లు, ఆడియో వీడియో శిక్షణలు యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఉచితంగా ఇప్పిస్తామని, ఎప్పుడైనా జాబ్ మేళాలు నిర్వహించదలచినప్పుడు తప్పనిసరిగా కొండరెడ్ల గ్రామాలలో తెలిసే విధంగా చర్యలు చేపడతామని నిరుద్యోగులైన యువతి, యువకులు తప్పనిసరిగా జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. తిరుమల కుంట గ్రామములో మంచినీటి సమస్య మరియు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కమ్యూనిటీ హాల్ కావాలని గ్రామస్తులు కోరగా ఏఈ ల ద్వారా సర్వే చేయించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయించి తప్పనిసరిగా గ్రామస్తులు కోరిన విధంగా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వారావుపేట ఎంపీడీవో ప్రవీణ్, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ మదన్, తిరుమల కుంట పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, పోతిరెడ్డిగూడెం వినాయకపురం పంచాయతీ సెక్రెటరీ సందీప్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.అదనపు పౌర సంబంధాలు అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది.

## ఎన్టీఆర్ ఆశయాలు సాధనకు కృషి చేయాలి





**ఏన్కూరు, నవభూమి మే28:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఆయన103 వ జయంతి వేడుకలను ఏనుకూరులో బుధవారం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ ఆధ్వర్యంలో నాయకులు ,కార్యకర్తలతో కలిసి ప్రధాన సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హయాంలో అన్ని సామాజిక వర్గాలను కలుపుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్ దక్కిందని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వం వైభవం తెచ్చేందుకు ప్రతి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభిమానులు గుత్తా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోవెల శ్యామల,కొనకంచి రామకృష్ణ, తోట రాధాకృష్ణ, తాళ్లూరి అప్పారావు,సాయిలు నాగయ్య, మేడ ధర్మారావు, ఆర్ ఎం రామయ్య, కరణం ప్రసాద్, తాళ్లూరి నవీన్, మాదినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గార్ల మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**గార్ల, నవభూమి,మే 28:** బిజెపి గార్ల మండల కమిటీ ఎన్నిక బుధవారం బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు యాప సీతయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా నక్క శివ కృష్ణ, ప్రధాన కార్యదర్శి గా దామర్ల సుభాష్, ఉపాధ్యక్షుడు గా బానోతు హరికృష్ణ, సహాయ కార్యదర్శులు గా గొనె సాయి కృష్ణ, వీరియా నాయక్, గుగులోతు రాం బాబు, వీరస్వామి లతో పాటు మరో 35 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్, ఇల్లందు కో కన్వీనర్ తోడేటి నాగరాజు, మండల మాజీ అధ్యక్షుడు జంపాల శీను నియామకపు పత్రాలను అందజేశారు.

# జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య

◆ సమాధానం చెప్పలేక ఎదురుదాడులు ◆ భద్రాచలం రామాలయ ఈవో, కొంతమంది ఆలయ అధికారులు తీరుపై సమావేశం ◆ దాడులను ఖండించిన జర్నలిస్టుల ఐక్యవేదిక



**భద్రాచలం మే 28 నవభూమి ప్రతినిధి:** గత కొంతకాలంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కార్యనిర్వహణ అధికారి తీరుపై భద్రాచలం జర్నలిస్టులు అత్యవసర సమావేశం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నాడు తెలంగాణ హరిత టూరిజం హెూటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులు పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన పాత్రికేయులపై అనేక రకాల బెదిరింపులు, దాడులు చేయడం, కేసులు పెట్టడం సమంజసం కాదని, అధికారులైన, అనధికారులైన ఖండించాల్సిన విషయమేనని, సమస్య పాత్రికేయుని దృష్టికి వస్తే తప్పకుండా వార్త ప్రచురించే హక్కు ఉంటుందని దానిపై వివరణ ఇవ్వకుండా వింత పోకడలు పోవడం ఎవరికీ శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలో పాత్రికేయులపై గత కొంతకాలంగా జరుగుతున్న వివక్షతను, దాడులను ఆయన ఖండించారు.సీనియర్ పాత్రికేయులు, వెలుగు బ్యూరో మోబగాపు ఆనంద్ మాట్లాడుతూ మీడియా హక్కులను అడ్డుకునే అధికారం ఎవ్వరికీ లేదని, అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమని, మీడియా ఐక్యత కోసం అందరూ కలిసి కట్టుగా వెళ్లాలని, ఆలయ ఈఓ రమాదేవి వైఖరిపై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేయాలని, సమస్యను సామరస్యంగా సాధించుకోవాలని కోరారు. హెచ్ఎంటీవీ రిపోర్టర్ తమ్మల రాజేష్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయ రంగంకి ఒక విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని అది తెలియకుండా కొంతమంది రిపోర్టర్లను ఇబ్బందులకు గురి చేయడం వారిపై కేసులు పెట్టడం ఎట్టి పరిస్థితుల్లో భావ్యమైన పద్ధతి కాదని, రామాలయ ఈవో ఇష్టానుసారంగా తనకు నచ్చిన వారికి ఒక విధంగా, తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి కేసులు నమోదు చేపించే కుసంస్కారం పద్ధతి మీడియాపై సరైనది కాదని, దీనిపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహణతో పాటు పై అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. 99 టీవీ రిపోర్టర్ చెట్టి జస్వంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవా యితీనీ లెక్కచేయకుండా తన ఇష్టానుసారంగా రామాలయ కార్య నిర్వహణ అధికారి తనకు నచ్చిన వారిని దగ్గర పెట్టుకొని వారికి తలంబ్రాలు ఇచ్చి కొంతమంది పాత్రికేయులకు తలంబ్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రామాలయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఆలయంలో పనిచేసే ఓ వేద పండితుడికి సంబంధించి దొంగతనం చేశాడని చెప్పిన ఈవో అతనిపై చర్య తీసుకోకుండా అదే వ్యక్తితో కళ్యాణబ్రహ్మగా గంటల కొలది ఆలస్యంగా కార్యక్రమం నిర్వహించడం అపచారం కాదా అని ఆయన ప్రశ్నించారు. తలంబ్రాల కొనుగోలులో కూడా లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. ఆరోపణ చేస్తే వివరణ ఇచ్చుకోవాలి కానీ పాత్రికేయులను బెదిరించే విధంగా కేసులు పెట్టడం వ్యక్తిగత జీవితాలను ప్రశ్నించే విధంగా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్, హైకోర్టులో ఫిర్యాదులు చేస్తామని, దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అన్నారు. సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగి మాట్లాడుతూ పాత్రికేయులపై కేసులు పెట్టడం సమంజసం కాదని, మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ పాత్రికేయులు కుప్పాల నాగరాజు, పండా ఆనంద్ లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై తమ పేపర్లలో టీవీలలో ప్రచురిస్తూ సమస్యలను ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న పాత్రికేయులపై కేసులు పెట్టడం పాత్రికేయ రంగాన్నే అవమానించడం అవుతుందని, ప్రభుత్వం, అధికారులు జర్నలిస్టులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉండగా నేడు అందుకు విరుద్ధంగా కొంతమంది ఇబ్బంది పెడుతున్నారనే వార్తలు రావడం మంచి పరిణామం కాదని, మరోసారి ఇటువంటి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు. సీనియర్ పాత్రికేయులు పిల్లి రాజు, తోకల నాగేశ్వరరావు, పోకల శ్రీనివాస్, మా మురళి, రేపాక రామారావు, సంతోష్, బాల కిరణ్ భూక్య రంజిత్, సాయి కౌశిక్, సీనియర్ పాత్రికేయులు యం రామాచారి (నవభూమి దినపత్రిక) మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడిని పెట్టే కేసులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని, తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి ఎదురు దాడి చేయడం మూర?త్వమని, ఆలయ ఈవో వైఖరి సరైనది కాదని తక్షణమే తన పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మరో పాత్రికేయుడు రాజేంద్ర వర్ధన్ మాట్లాడుతూ తక్షణమే పాత్రికేయలను ఇబ్బంది పెట్టే రామాలయ ఈవోను బదిలీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు తమ సమస్యలను స్పష్టంగా వ్యక్తపరిచారు. వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించుతూ, జర్నలిస్టుల ఐక్యత, రక్షణ, గౌరవం, భద్రత చాలా అవసరమని హితవు పలికారు. ముఖ్యంగా భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, మరియు కొంతమంది ఆలయ అధికారులు వ్యవహార శైలిపై తీవ్ర ఆవేదన వ్యక్త పరిచారు.జర్నలిస్టులపై పెట్టబడుతున్న అక్రమ కేసులపై వ్యతిరేకంగా తీర్మానం చేయగా, ఈ సమస్యలను ఎదుర్కొనడంలో ఒకటిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎవ్వరైనా జర్నలిస్టులపై అక్రమంగా వ్యవహరిస్తే, వారిపై తగిన చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులతో పాటు వివిధ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు



# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**జూలూరుపాడు, మే 28 (నవ భూమి ప్రతినిధి) :**ముందస్తు గా రుతు పవనాల రాకతో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న తరుణంలో నకిలీల బెడద నుంచి రైతులను కాపాడటానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు.అందులో భాగంగా బుధవారం కొత్తగూడెం ఏ డి (వ్యవసాయం) నర్సింహారావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం మండలంలోని పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేసారు.వ్యాపారుల రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మేలు రకం విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీడి యాక్ట్ ప్రయోగిస్తామని అన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల నుండి మాత్రమే కొనుగోలు చేసి రశీదు పొందాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను,ప్యాకెట్ పై ముద్రించిన వివరాలు కలిగిన వాటిని భద్రపరచాలని సూచించారు.తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనా రెడ్డి,ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సూర్యాపేట శాసనసభ్యులు

## మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి :**ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి పార్టీ అధ్యక్షులు తూడి నరసింహారావు సింగిల్ విండో వైస్ చైర్మన్ బొల్లె జానయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ మాజీ సర్పంచులు కన్యానాయక్ ముత్యాలు నాగరాజు గోపగాని మల్లయ్య ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల వెంకటరెడ్డి దండు మైసమ్మ మాజీ చైర్మన్ బెల్లంకొండ యాదగిరి పాతర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెంపుల సైదులు బొప్పారం ఉపసర్పంచ్ సోమిరెడ్డి దేవేందర్ రెడ్డిమండల పార్టీ నాయకులు నరేష్ నాయక్ రాచకొండ పరమేష్ తొట్ల సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షా సమావేశం




**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:**కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ జూన్ 2న నిర్వహించే 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు, నిర్వహణపై కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి ఏరియాలోని సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటు జిఎం, కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఈఎం) టి.శ్రీకాంత్, సీనియర్ పిఓలు మజ్జి మురళీ, జి. సంఘమిత్ర, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యూ. అభిలాష్, మేనేజ్మెంట్ ట్రైనీ (సివిల్) సుమంత్, సేవకో-ఆర్డినేటర్ సి.హెచ్. సాగర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త.. జీలుగు విత్తనాలు వచ్చాయి..

**జూలూరుపాడు, మే 28 (నవ భూమి ప్రతినిధి) :**మండల రైతులకు పచ్చిరొట్ట జీలుగు విత్తనములు సొసైటీ లో అందుబాటులో ఉన్నట్లు పి ఏ సి యస్ చైర్మన్ చీమలపాటి బిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడి పై పచ్చిరొట్ట విత్తనములు గురువారం నుంచి విక్రయించనున్నట్టు తెలిపారు.పచ్చిరొట్ట జీలుగు విత్తనములు 733 బ్యాగులు వచ్చినవి. ఒక్కొక్క బ్యాగు కి 30 కేజీలు,బ్యాగు ధర రూ.4275 ప్రభుత్వం యాబై శాతం రాయితీ ఇస్తుందని రైతులు కేవలం రూ.2137.50 రైతు చెల్లించి గురువారం నుంచి విక్రయించబడునని ప్రకటించారు. విత్తనములు కావలసిన వారు ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకము జిరాక్స్ పత్రాలతో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారులు యిచ్చిన కూపన్ తీసుకొని సొసైటీ నందు యిచ్చి విత్తనములు తీసుకొనగలరని విజ్ఞప్తి చేశారు.

# గంధంపల్లి కొత్తపేటలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

## పెద్ద ఎత్తున అన్నదానం చేసిన అభిమానులు



**బయ్యారం మే 28 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కమ్మ సంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఇక్కడి రెండు గ్రామాల మధ్య ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ముందుగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఎన్టీఆర్ అంటే అందరివాడు అంటూ, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని ప్రతి ఒక్కరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, తాతా గణేష్, రావి వీరభద్రరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు

◆ అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి◆ తప్పుడు సమాచారంపై వార్తలు రాస్తే కేసులు

**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:**అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని, అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని కలెక్టరేట్ లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం అధికారుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ శాఖ పనితీరు మెరుగు కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్వాడి భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో, పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతుల్లో ఉందన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు పాఠశాలలను గుర్తించి అంగన్వాడి కేంద్రాలను అందులోకి మార్చాలని ఆదేశించారు.త్వరలోనే అంగన్వాడి ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అంగన్వాడి కేంద్రాలలో ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహారాన్ని సరఫరా చేస్తే వెంటనే తిరస్కరించాలని సూచించారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అలనా పాలన చూసుకోవడం కోసం క్రష్ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే అంగన్వాడీ కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు ప్రారంభిస్తామన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను చూడని పిల్లలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాలు చేపట్టాలని,వయోవృద్ధులకు టేక్ కేర్ సెంటర్లు ప్రారంభించాలని



వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. తప్పుడు సమాచారం పై వార్తలు రాస్తే కేసులు పెడతామని హెచ్చరించారు.మిషన్ భగీరథ శాఖ గురించి:గాలి తర్వాత ప్రజలకు అత్యంత ముఖ్యమైనది నీరు దానిని ప్రజలకు అందించడమే మనందరి అంతిమ లక్ష్యమన్నారు మంత్రి సీతక్క.మారుమూల ప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని వారం రోజులపాటు మిషన్ భగీరథ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. నియోజకవర్గాల వారీగా మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన పనులు నివేదికలు అందించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలి,మిషన్ భగీరథ పనులు సమన్వయానికి ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తితే ప్రజలకు తెలియజేయాలి, ప్రత్యామ్నాయల ద్వారా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకున్న అధికారులందరికి అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ అందించిన రాజ్యాంగం గొప్ప వరం

◆ చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒక్కటే◆ కష్టపడి చదవి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలి





**జనగామ నవభూమి ప్రతినిది మే 28 :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం గొప్ప వరమని వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య కొనియాడారు.బుధవారం హైదరాబాద్లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.చీకట్లు కమ్ముకున్నపేదబడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే మార్గమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగమన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతిఒక్క విద్యార్థి పాటించాలని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతిఒక్కరు తిరిగి సమాజంలోని అన్నివర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్గా విద్యార్థులు నిలవాలని మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో55యంగ్ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తుకాదని



కష్టపడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుందని, మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్తోనే గమ్యానికి చేరుకోవాలని దళిత బహుజన మేధావులను స్ఫూర్తిగాతీసుకొని ప్రతివిద్యార్థి జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న అతి పెద్ద మహమ్మారి డ్రగ్స్ అని ప్రస్తుతకాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించి నాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. చుట్టూ ప్రాంతాలల్లో ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని అందులో నుంచి బయటపడే విధంగా విద్యార్థులు మీవంతు సహాయం అందించా లన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించు కుని అందుకు కష్టపడి చదవాలని తల్లి దండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకు రావాలని అన్నారు.

# శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చాలని యజమానులకు నోటీసులు జారీ

## టిపిఎస్ అంజయ్య




**మిర్యాలగూడ నవభూమి, మే 28:-** మిర్యాలగూడ పట్టణంలో శిథిలావస్థకు చేరుకుని కూలి పోయే దశలో ఇళ్లకు నోటీసులు అందజేసినట్టు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజయ్య తెలిపారు. పట్టణంలో 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన కూలి పోయే దశలో ఉన్న సుమారు 25 ఇళ్లను తిరిగి గుర్తించామని ఆయన తెలిపారు. వర్షాకాలంలో కూలి పోయి ప్రాణ, ఆస్తి నష్టం జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని మిర్యాలగూడలో అలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు నోటీసులను 25కి అందజేస్తామన్నారు. వారు తమ పాత భవనాలు 15 రోజుల్లో కూల్చక పోతే తామే కలుస్తామని నోటీసులో పేర్కొన్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది మౌలానా, సైదులు ఉన్నారు.

# కమ్ముకున్న మేఘాలు అమ్ముడుపోని వరి ధాన్యం



**మహాముత్తారం మే28 నవభూమి:** మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల కారణంగా వరి ధాన్యం త్వరగా అమ్ముడు పోక తడిసి ముద్దవుతుంది. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం అమ్ముకునే సమయంలో అకాల వర్షాల వలన కొనుగోలు కేంద్రంలో సమయానికి లారీలు, బార్దాన్లు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురిసే అకాల వర్షాల వలన చేతికందిన పంట సకాలంలో అమ్ముడు పోతదో లేదో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల ఆవేదనను అర్థం చేసుకొని తగినన్ని లారీలు, బార్దాన్లు సకాలంలో పంపించి వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రైతులు అధికారులను, ప్రభుత్వాన్ని కోరుకుతున్నారు.

# ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 28:** శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగా నంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలు ఆరాధ్య దైవంగా శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిని కొలుస్తున్నారని తెలిపారు. దేవాలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దేవాలయంలో నిత్య పూజ నిమిత్తం ఉంచి కళ్యాణ సమయంలో తీసుకొని వచ్చేవారని డిప్యూటీ సీఎం తెలిపారు. శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో తన ఎన్నికల ప్రచారం ప్రారంభమయిందని, ఆ స్వామి వారి ఆశీస్సులతో నేడు ఆలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దేవాలయంకు కేటాయించిన అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఆలయ పునర్నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి కావాలని, స్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రార్థిస్తూ యాగం నిర్వహించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలుపగా అధికారులు కొంత ఆందోళన చెందినప్పటికీ, దేవుని కార్యక్రమానికి ఆటంకాలు ఆ స్వామి తొలగిస్తారని భావించామని, అదే విధంగా నేడు వర్షం లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో ఋతుపవనాలు ముందస్తుగా వచ్చాయని తెలిపారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 500 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు చేపట్టామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ



**మహాముత్తారం మే28 నవభూమి:** దళిత జాతుల సూర్యుడు, పోరాటయోధుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పంగ చందు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ కులాలు వాటి ఉప కులాలకు మందకృష్ణ మాదిగ చేస్తున్న సేవలను చూసి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని తెలియజేశాడు. మాదిగ జాతి మరియు మానవజాతి భూమిమీద ఉన్నంతకాలం మందకృష్ణ మాదిగ సేవలు మర్చిపోలేమని పంగ చందు అన్నాడు.

# ఇల్లెందులో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన కమ్మ సంఘం



**ఇల్లెందు టౌన్ మే 28 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని కమ్మ సంఘం నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కి ఘనంగా నివాళులు అర్పించారు. ఇల్లెందు పట్టణ నడిబొడ్డున బుగ్గవాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భారీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు చాగంటి కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమ్మ సంఘం నాయకులు ఉప్పుగండ్ల రవీందర్, నామా సుధాకర్, కొమ్మినేని రమేష్ (జిట్ రమేష్) జవ్వాజి వేణు, ఆళ్ళ నాగేశ్వరరావు, నున్నా రామకృష్ణ, దమ్మాలపాటి ప్రసాద్, దుద్దుకూరి సుమంత్, దమ్మాలపాటి నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని దండం పెట్టి చెబుతున్నా

## చేయకుంటే దండన తప్పదు ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, మే 28:-** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో నిర్దేశించిన పనులు సకాలంలో చేయాలని దండం పెట్టి చెబుతున్న లేకుంటే దండన తప్పదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులు, ఉద్యోగులు, వార్డు ఆఫీసర్లు హెచ్చరించారు. బుధవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వారం మున్సిపాలిటీలో జరిగే పనులపై సమీక్ష నిర్వహిస్తానని ముందే చెప్పానని ఆయన తెలిపారు. గత సమీక్షలో విషయాలను సంపూర్ణంగా చేయలేదని ఆయన తెలిపారు. చిత్తశుద్ధితో పని చేయాలని లేకుంటే చర్యలు తప్పవని అయన అన్నారు. సమావేశంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సబ్ కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎం.నారాయణ్ అమిత్, కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

# ఈదులగూడ స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

## సబ్ కలెక్టర్ అమిత్‌కు వినతి

**మిర్యాలగూడ నవభూమి, మే 28:-** మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎం.నారాయణ్ అమిత్ కు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ఈదులగూడ స్మశానవాటికలో అనేక సమస్యలు ఉన్నాయని పలుమార్లు అధికారులకు విన్నవించిన సమస్యలు పరిష్కారం రావడంలేదని తెలిపారు. స్మశాన వాటికలో బోర్ వెయ్యాలని, ప్రహరీ గోడ నిర్మించాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని కోరారు. పచ్చనిమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, అయూబ్, గోవర్ధన, ఎల్.మాధవరెడ్డి, గోవింద్ రెడ్డి, కృష్ణయ్య, చారి, పాపారావు, నాగేశ్వరరావు నాయక్, అచ్చయ్యా, నరేష్, మల్లయ్య, శైలేందర్, సైదులు, బాబు రావు, జానయ్య కోటయ్య మహేష్ పాల్గొన్నారు.

